# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 254 | వరంగల్ | బుధవారం, 06 జులై 2026 | పేజీలు : 02




వర్షా కాల సన్నద్ధతపై ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్ష 2

## వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి: పాలకుర్తి మండలంలో వేరువేరు చోట జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. పాలకుర్తి నుండి స్టేషన్ గన్ పూర్ కు వెళ్తున్న ఓ కారు గూడూరు వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ వ్యక్తిని ఢీకొంది. ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. అదే కారు పాలకుర్తి శివారులో సైతం మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో భార్య మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. కారు అతివేగంతోనే ప్రమాదాలు జరిగినట్లు తెలుస్తోంది. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన పెంతల వెంకటలక్ష్మి (50) భర్త శ్రీనివాస్ తో కలిసి గూడెల్లి గూడెంలో బంధువుల చావుకు హాజరై తిరిగి ఇంటికి వెళుతున్నారు. ఈ క్రమంలో అతివేగంతో వచ్చిన ఓ విన్నోవా కారు రూపంలో వారికి మృత్యువు వెంటాడింది. కారును అదుపులోకి తీసుకొని వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.








## తండాల్లో సీత్లా పండుగ కులాహలం

**పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పల, పాలకుర్తి వాణి :** గిరిజన తండాల్లో సీత్లా పండుగ కోలాహలం నెలకొంది. మహిళలు సుందరంగా తయారై తండా శివారులో రాళ్లతో కొలువైన శీతల అమ్మవారికి పూజలు నిర్వహించారు. ప్రకృతి పట్ల గౌరవం, పశు సంపద పరిరక్షణకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుంది. స్థానికంగా దాటుడు పండుగగా కూడా పిలుస్తుంటారు. కుటుంబ సభ్యులు, యువతీ యువకులు, మహిళలు పాల్గొని మన గిరిజన సంస్కృతి యొక్క వైభవాన్ని చాటి చెప్పారు. లంబాడీల వేషధారణతో ఆటపాటలతో వారందరూ సందడి చేశారు. డీజే పాటలతో స్టెప్పులు వేశారు. నాయకులు సురేష్ నాయక్, బాలు నాయక్, మహేందర్ నాయక్ పాల్గొన్నారు.





# రామసముద్రం చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



**పాలకుర్తి వాణి, తొర్రూరు** : పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రురు మండలం గుర్తూరు గ్రామ పరిధిలో రామసముద్రం చెరువును పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సందర్శించి, చెరువు మత్తడి గండి, చెరువు కట్ట, నాలుగు తూముల ను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ మరమ్మత్తు పనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీంద్రాచారి, స్థానిక సర్పంచ్ విసంపల్లి కవిత బాలకృష్ణ, తొర్రురు పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి వాణి, వరంగల్** : వరంగల్ పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎన్. శ్వేతా రెడ్డి, ని పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీస్ కమిషనర్‌కు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు చేపట్టనున్న చర్యలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన శాంతిభద్రతల అంశాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసు శాఖ సహకారం కొనసాగాలని ఎమ్మెల్యే కోరగా, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా రెడ్డి పేర్కొన్నారు



## తొర్రూరు పట్టణంలో వర్షా కాల సన్నద్ధతపై సమీక్ష

**పాలకుర్తి వాణి, తొర్రూరు:** తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై ఎమ్మెల్యే అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాలువలు, డ్రైనేజీలు, కల్వర్టులు, నీటి ప్రవాహ మార్గాలను వెంటనే శుభ్రం చేయాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## వేం నరేందర్ రెడ్డిని కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్

**పాలకుర్తి వాణి, జనగామ** : డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి,యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ తో కలిసి వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు మెంబర్ గా నియమితులైన డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ & మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కంచె రాములు, తదితరులు, పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆశీర్వాద దినోత్సవం వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్** : 32 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఆశీర్వాద దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చరిపిల్లి యాదగిరి స్వామి మాదిగ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు దండు రామచంద్రు మాదిగ జెండా ఆవిష్కరించారు. మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఏబిసిడి వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు జలగం నరేష్ మాదిగ చెరుపెల్లి కొమురయ్య మాదిగ చెరుపల్లి కుమార్ మాదిగ మున్నూరు కాపు సంఘం నాయకులు ఉమాకరు రాయల నాగార్జున, వంగాల రంజిత్, పనికిరా పరశురాములు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





## పురాతన శివాలయ నిర్మాణ పనులకు శ్రీకారం

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి** : జనగామ జిల్లా పాలకుర్తి పట్టణంలోని అతి పురాతన శివాలయ పునర్ నిర్మాణ పనులకు పలు యువకులు శ్రీకారం చుట్టారు. అశోక్, మధు, సంపత్, సమ్మయ్య, రాంబాబు తదితరులు ఈ పనులకు ముందుకొచ్చారు. రాతి మండపం శివాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు మొదలుపెట్టారు. పరిసరాలు అపరి శుభ్రంగా ఉండడంతో శుభ్రం చేయించారు. వివిధ శాఖలు, అధికారుల అనుమతి కూడా తీసుకుంటామని యువకులు తెలిపారు. దాతలు అన్ని విధాలా చేయూత అందించాలని యువకులు కోరారు.

## సార్ ఇంటింటి సర్వేలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్** : సార్ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు భార్గవ్, పాల్గొని బి ఎల్ ఓ Md. రసూల్ బీ కి ఫారాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, ఓటరు వివరాల సవరణలు, అర్హులైన ఓటర్ల నమోదు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## విద్యార్థులకు ఎఫ్ ఏ నోట్ బుక్స్ అందజేసిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ ఎం ఎన్ స్వామి

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్** : తాటికొండ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు కెనరా బ్యాంక్ ,వరంగల్ రిటైర్డ్ బ్రాంచ్ మేనేజర్ ఎంఎన్ స్వామి ఏడు వేల రూపాయల విలువగల ఎఫ్ ఏ నోట్ బుక్స్ ను ఒక్కొక్క విద్యార్థి కి ఏడు చొప్పున బహుకరించారు. గతంలో పాఠశాల విద్యార్థులందరికీ స్పోర్ట్స్ టీ షర్ట్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుమాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రంజిత్, ఎం శ్రీనివాస్, పి డి గిరెడ్డి ప్రమోద్ రెడ్డి,రవీందర్,డి శ్రీనివాస్ , మురళి, అనసూయ, సలావుద్దీన్,కృపమ్మ,సోమేశ్వరి,రవి, సువర్ణ పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341